ఈనాడు
epaper.eenadu.net

# కుటుంబం నుంచే నా కథలకు ప్రేరణ



మాట్లాడుతున్న రచయిత్రి సత్యవతి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మా కుటుంబంలో ఎస్‌ఎస్‌ఎల్‌సీ దాటి చదువుకోవడం, ఉద్యోగం, రచనలు చేయడం మొట్టమొదటి సారిగా చేసింది తానేనని, కుటుంబంలో తాను చేసిన తిరుగుబాటులే తన కథా రచనలని ప్రముఖ రచయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కార గ్రహీత పి.సత్యవతి అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ, విజయవాడ సాహితీ మిత్రులు సంయుక్త ఆధ్వర్యంలో కథా సంధి కార్యక్రమాన్ని ప్రజాశక్తినగర్‌లోని శిఖర పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల చదివే రోజుల్లో గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం ప్రారంభించానని, పుస్తకం పఠనం తనకు ఊపిరిలాంటిదన్నారు. తాను రచించిన ఇల్లలకగానే, గొడుగు, పేరులేని పిల్లలు, సూపర్ మామ్ సిండ్రోమ్, దమయంతి కూతురు లాంటి అనేక కథలు, ఒక హిజ్రా ఆత్మకథ లాంటివి పాఠకుల ఆదరణ పొందాయన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు ప్రసేన్, సాహితీవేత్తలు విశ్వేశ్వరరావు సీతారాం, బండ్ల మాధవరావు, అనిల్ డ్యాని, ఖాదర్ మోహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.